అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు



4లో.

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

సంపుటి - 1 సంచిక - 159 ఆదివారం 3 మార్చి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం

- తెలంగాణలో మార్చి 11న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ప్రారంభం
- ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం
- అర్హులైన లబ్ధిదారునికి సొంత ఇంటి స్థలం లేకుంటే స్థలం, రూ.5 లక్షలు ఇవ్వనున్న ప్రభుత్వం
- ఇప్పటికే పలు పథకాలు ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వం



మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 11న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి నిబంధనలు, విధి విధానాలు రూపొందించాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఇదివరకే సొంత స్థలం ఉన్న వారికైతే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు అందించనున్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి పలు రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు.

మిగతాది 2లో...

# 175 ఎకరాల భూమి తెలంగాణ ప్రభుత్వానికి

## బదిలీ చేసిన కేంద్రం.. తొలగిపోనున్న పలు సమస్యలు




- ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు భూములు ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన రేవంత్
- సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వంమోదీ, రాజ్ నాథ్ సింగ్ లకు ధన్యవాదాలు తెలిపిన కిషన్ రెడ్డి



2లో.

# టీఎస్ఆర్టీసీకి ఐదు జాతీయ అవార్డులు...




2లో.

ఈ నెల 15న అవార్డుల ప్రదానం
అవార్డులు ప్రకటించిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్
నాలుగు కేటగిరీల్లో ప్రథమ, ఒక కేటగిరీలో ద్వితీయ బహుమతి దక్కించుకున్న టీఎస్ఆర్టీసీ
మంత్రి పొన్నం, సజ్జనార్ హర్షం

# అది ప్రెజర్ కుక్కర్ బాంబు...

- టైమర్ సెట్ చేసి వెళ్లిపోయాడు: సిద్ధరామయ్య
- బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ లో పేలుడు
- నిందితుడు బస్ లో ప్రయాణించి కేఫ్ కు చేరుకున్నాడన్న సిద్ధరామయ్య
- ఇలాంటి విషయాల్లో బీజేపీ రాజకీయాలు బాధాకరమని వ్యాఖ్య






మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్ లో పేలుడు ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనతో దేశంలోని పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. మరోవైపు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ... ఈ ఘటనలో నిందితుడు ప్రెజర్ కుక్కర్ బాంబు వాడాడని చెప్పారు. ఈ విషయంలో కూడా బీజేపీ రాజకీయాలు చేస్తుండటం బాధాకరమని అన్నారు. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా బాంబు పేలుళ్లు జరిగాయని... అప్పుడు వాళ్లు బుజ్జగింపు రాజకీయాలు చేశారా? అని ప్రశ్నించారు. ఉగ్రవాద చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఇలాంటి సున్నితమైన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని అన్నారు.

క్యాప్, మాస్క్ ధరించిన వ్యక్తి బస్సులో ప్రయాణించి కేఫ్ కు చేరుకున్నాడని... రవ్వ ఇడ్లీని ఆర్డర్ చేసి ఒక చోట కూర్చున్నాడని... ఆ తర్వాత బాంబుకు టైమర్ సెట్ చేసి వెళ్లిపోయాడని సిద్ధరామయ్య చెప్పారు. ఘటనకు పాల్పడిన వ్యక్తి ఫొటోలు వచ్చాయని, సాధ్యమైనంత త్వరలో నిందితుడిని పట్టుకుంటామని తెలిపారు. ఘటనలో గాయపడిన వ్యక్తులు కోలుకుంటున్నారని చెప్పారు. మరోవైపు ఈ ఘటనలో 10 మంది గాయపడ్డారు. నిందితుడి కదలికలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. 2022లో నవంబర్ లో కూడా మంగళూరులో ఇదే తరహాలో బాంబు పేలింది

# గూగుల్ చర్యను తప్పుబట్టిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్



2లో.

సర్వీసు ఫీజు చెల్లించడంలేదంటూ పలు యాప్ లపై గూగుల్ చర్యలు
ప్లేస్టోర్ నుంచి మ్యాట్రిమొనీ యాప్ ల తొలగింపు
స్టార్టప్ లు, చిన్న టెక్ కంపెనీల తలరాతను పెద్ద టెక్ కంపెనీలు నిర్ణయించకూడదని హితవు

# లోక్ సభ ఎన్నికలకు 195 మందితో బీజేపీ తొలి జాబితా విడుదల

వారణాసి నుంచి మళ్లీ ప్రధాని మోదీ పోటీ
గాంధీ నగర్ నుంచి అమిత్ షా, విదిశ నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ
యువతకు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత
తెలంగాణ నుంచి 9 మందికి సీట్లు ఖరారు



మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం 195 లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటిస్తూ బీజేపీ కేంద్ర నాయకత్వం శనివారం సాయంత్రం తొలి జాబితాను విడుదల చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచి పోటీ చేయనున్నారు. తెలంగాణ నుంచి 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు.

బీజేపీ మొదటి జాబితాలో 47 మంది యువతకు, 28 మంది మహిళలకు, 27 మంది ఎస్సీలకు, 18 మంది ఎస్టీలకు, 57 మంది ఓబీసీలకు సీట్లు దక్కాయి. ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులకు కూడా సీట్లు దక్కాయి. అసోంలోని 14 లోక్ సభ స్థానాలకు గాను 11 స్థానాల్లో అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. అసోం సీఎం శరబానంద సోనోవాల్ కూడా దిబ్రూఘర్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు.

బెంగాల్ నుంచి ఇరవై, మధ్యప్రదేశ్ నుంచి ఇరవై నాలుగు, గుజరాత్ నుంచి పదిహేను, రాజస్థాన్ నుంచి పదిహేను, కేరళ నుంచి పన్నెండు, తెలంగాణ నుంచి తొమ్మిది, అసోం, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి పదకొండు సీట్ల చొప్పున, ఢిల్లీ నుంచి ఐదు స్థానాలలో అభ్యర్థులను ఖరారు చేశారు. వారణాసి నుంచి ప్రధాని మోదీ, అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు, ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారీ, త్రిసూర్ నుంచి సురేశ్ గోపి, గాంధీ నగర్ నుంచి అమిత్ షా, విదిశ నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ సహా 9 మందికి టిక్కెట్లు ఖరారయ్యాయి.

# కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ కృతజ్ఞతలు



మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ రాజీవ్ రహదారితో పాటు హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారిపై ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. జనవరి 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతించాలని కోరారు. ఈ క్రమంలో తాజాగా కేంద్రం అనుమతి ఇవ్వడంతో కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్లు బీఆర్ఎస్ పదేళ్ల కష్టానికి ఫలితమన్నారు. రక్షణ శాఖ భూముల కోసం తాము అలుపెరగని పోరాటం చేసినట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ కేంద్రమంత్రులకు పదుల సంఖ్యలో వినతులు ఇచ్చామన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అనుమతివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్కైవేల నిర్మాణాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

# టీఎస్ఆర్టీసీకి ఐదు జాతీయ అవార్డులు...

## ఈ నెల 15న అవార్డుల ప్రదానం


మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
టీఎస్ఆర్టీసిని ఐదు జాతీయస్థాయి అవార్డులు వరించాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్‌టీయూ) ప్రతి ఏటా అందించే ఐదు ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను తెలంగాణ ఆర్టీసీ గెలుచుకుంది. 2022-23 ఏడాదికి గాను రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి. రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది.



సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈ ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయస్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజారవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమన్నారు.

# గూగుల్ చర్యను తప్పుబట్టిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
టెక్ దిగ్గజం గూగుల్ పలు భారత మ్యాట్రిమోనీ యాప్ లను ప్లేస్టోర్ నుంచి తొలగిస్తున్న సంగతి తెలిసిందే. తన ప్లాట్ ఫాంను ఉపయోగించుకుని ప్రయోజనాలు పొందుతూ 10 యాప్ లు సర్వీసు ఫీజు చెల్లించడం లేదంటూ గూగుల్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో పలు భారత మ్యాట్రిమోనీ యాప్ లపై గూగుల్ చర్యలకు దిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. సర్వీసు ఫీజు చెల్లించలేదన్న కారణంతో యాప్ లను తొలగించడం సరికాదని కేంద్ర ఐటీ, టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. స్టార్టప్ లు, చిన్న టెక్ సంస్థల తలరాతలను గూగుల్ వంటి పెద్ద టెక్ కంపెనీలు నిర్ణయించరాదని హితవు పలికారు. స్టార్టప్ లు కోరుకునే రక్షణ కల్పించడం తమ ప్రభుత్వ ముఖ్యమైన విధి అని స్పష్టం చేశారు. గత పదేళ్ల కాలంలో దేశంలో బలమైన స్టార్టప్ ఎకో సిస్టమ్ ఏర్పడిందని, 1 లక్ష స్టార్టప్ లు తెరపైకి వచ్చాయని, 100 యూనికార్న్ కంపెనీలు ఏర్పడ్డాయని అశ్విని వైష్ణవ్ వివరించారు. పెద్ద సంఖ్యలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వస్తున్నారని, వారు పెద్ద టెక్ కంపెనీల విధానాలకు బలి కారాదని అన్నారు.



# 175 ఎకరాల భూమి తెలంగాణ ప్రభుత్వానికి

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ప్రభుత్వానికి 175 ఎకరాల భూమిని కేంద్ర రక్షణ శాఖ బదిలీ చేసింది. ఈ భూములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందాయి. ఈ ప్రతిపాదనల పట్ల సానుకూలంగా స్పందించిన రక్షణ శాఖ... భూముల బదిలీకి అనుకూలంగా అనుమతులను ఇచ్చింది.

ఈ సందర్భంగా తెలంగాణ సీఎం కార్యాలయం స్పందిస్తూ... జనవరి 5న ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలను స్వీకరించిన తర్వాత... ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు రక్షణ శాఖ పరిధిలోని భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రేవంత్ కోరగా... కేంద్ర రక్షణ శాఖ సానుకూలంగా స్పందించిందని అన్నారు. తమ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారని చెప్పారు. మరోవైపు, ఈ భూములను తెలంగాణకు కేటాయించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా సంతోషం వ్యక్తం చేశారు. మోదీకి, రాజ్ నాథ్ సింగ్ కు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల కామారెడ్డి మార్గం (ఎన్ హెచ్ 44), రాష్ట్ర రహదారి నెంబర్ 1లో సొరంగాల నిర్మాణం, ఎలివేటెడ్ కారిడార్లు సులభతరం అవుతాయని చెప్పారు. దేశ ప్రజలకు మోదీ ఇస్తున్న హామీలకు ఇది మరో నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్, రామగుండంలను కలుపుతూ నిర్మించే రాజీవ్ రహదారి కోసం 11.3 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ కోసం భూసేకరణ చేయాల్సి ఉందని చెప్పారు. ఇందులో కొంత భూమి రక్షణ శాఖ పరిధిలో ఉందని... కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో ఈ సమస్యకు పరిష్కారం దొరికిందని అన్నారు.

# ఫ్లోర్ లీడర్ పదవి ఇవ్వకుంటే హరీశ్ రావు బీజేపీలోకి

## : మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**కేటీఆర్ ఇప్పటికీ తండ్రి చాటు కొడుకేనని ఎద్దేవా**

**మేం తెచ్చిన జీరో బిల్లులా కేటీఆర్ నాలెడ్జ్ జీరో అని చురక**

**ఇక నుంచి యాదాద్రి కాదు... యాదగిరిగుట్ట అన్న మంత్రి కోమటిరెడ్డి**

**రాహుల్ గాంధీని నల్గొండ నుంచి పోటీ చేయమని కోరినట్లు వెల్లడి**

**ప్రధాని మోదీ కంటే రాహుల్ గాంధీకే అత్యధిక మెజార్టీ వస్తుందని ధీమా**



మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
ఫ్లోర్ లీడర్ పదవి ఇవ్వకపోతే హరీశ్ రావు బీజేపీలోకి వెళతారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... కేటీఆర్ ఇప్పటికీ తండ్రి చాటు కొడుకేనని ఎద్దేవా చేశారు. తాను కేటీఆర్ మాదిరిగా తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదని, ఉద్యమాలు చేసి ఈ స్థాయికి వచ్చానని చెప్పారు. తాము ప్రజల కోసం ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా జీరో బిల్లు ఇచ్చామని, అలాగే కేటీఆర్‌కు నాలెడ్జ్ జీరో అని చురక అంటించారు. ఏమాత్రం నాలెడ్జ్ లేని కేటీఆర్ గురించి మాట్లాడుకోవడం వృథా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టించిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ ఇటీవల బీఆర్ఎస్ ఛలో మేడిగడ్డ పర్యటనకు ఎందుకు వెళ్లలేదు? అని ప్రశ్నించారు. ఎన్డీఎస్ఏ కూడా కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగిటివ్ నివేదిక ఇచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని చెప్పారని వెల్లడించారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఒకటవ తేదీనే వేతనాలు ఇస్తున్నామని పునరుద్ఘాటించారు. ఇక నుంచి యాదాద్రి కాదని... యాదగిరిగుట్టనే అని కోమటిరెడ్డి స్పష్టం చేసారు. త్వరలో యాదగిరిగుట్టగా మారుస్తూ జీవో తెస్తామన్నారు. కేసీఆర్‌ను ప్రజలే నామరూపాలు లేకుండా చేశారని విమర్శించారు. తెలంగాణలో లోక్ సభ ఎన్నికల కోసం తమ పార్టీలో అంతర్గతంగా సర్వే జరుగుతోందని కోమటిరెడ్డి తెలిపారు. భువనగిరి నుంచి పోటీ చేయమని తాము రాహుల్ గాంధీని కోరామని తెలిపారు. భువనగిరి, ఖమ్మం, నల్గొండ లోక్ సభ స్థానాల నుంచి పోటీ చేస్తే దక్షిణాదిలోనే అత్యధిక మెజార్టీ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కంటే రాహుల్ గాంధీ ఎక్కువ మెజార్టీ సాధిస్తారని జోస్యం చెప్పారు.

# బీజేపీ ఫస్ట్ లిస్ట్

**%సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్‌లకు మరోసారి అవకాశం**

**చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చిన బీజేపీ అధిష్ఠానం**

**బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన బీబీ పాటిల్‌కు జహీరాబాద్ టిక్కెట్**

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి తొమ్మిది లోక్ సభ స్థానాలకు బీజేపీ అగ్రనాయకత్వం అభ్యర్థులను ఖరారు చేసింది. శనివారం సాయంత్రం బీజేపీ 195 స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేస్తూ తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి తొమ్మిది మందిని ప్రకటించారు. కేంద్రమంత్రి, తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, సీనియర్ నేత ధర్మపురి అరవింద్‌లకు మరోసారి టిక్కెట్ దక్కింది. మాజీ మంత్రి, తెలంగాణలో కీలక బీసీ నాయకుడిగా ఉన్న ఈటల రాజేందర్‌నూ బీజేపీ బరిలోకి దింపుతోంది. ఇటీవల పార్టీలో చేరిన బీబీ పాటిల్‌తో పాటు హైదరాబాద్ నుంచి మహిళకు ప్రాధాన్యతనిస్తూ మాధవీలతకు టిక్కెట్ కేటాయించింది.

ఏయే స్థానాల నుంచి ఎవరెవరు?

హైదరాబాద్ - డాక్టర్ మాధవీలత
సికింద్రాబాద్ - కిషన్ రెడ్డి
మల్కాజిగిరి - ఈటల రాజేందర్
చేవెళ్ల - కొండా విశ్వేశ్వర్ రెడ్డి
నాగర్ కర్నూల్ - పీ భరత్
కరీంనగర్ - బండి సంజయ్
భువనగిరి - బూర నర్సయ్య గౌడ్
నిజామాబాద్ - ధర్మపురి అరవింద్
జహీరాబాద్ - బీబీ పాటిల్



# తెలంగాణకు ఐఐహెచ్‌టి మంజూరు చేసిన కేంద్రం: మంత్రి తుమ్మల

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టి)సంస్థను మంజూరు చేసిందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జౌళిశాఖ కార్యదర్శి ఇటీవల తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు ప్రత్యేక%శీ%గా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి పియూష గోయల్‌ను కలిసి త్వరితగతిన ఐఐహెచ్‌టని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. తదుపరి కార్యాచరణ వల్ల కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నాడు తెలంగాణ రాష్టానికి ఐఐహెచ్‌టిని మంజూరుచేసిందని తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని విధ్యార్థులు స్వరాష్ట్రంలోనే టెక్నికల్ డిగ్రీ, డిప్లొమాలను పొందడానికి అవకాశం ఏర్పడిందన్నారు. గతంలో ఇక్కడి విధ్యార్థులు ఆంధ్ర ,ఒరిస్సాలకు వేలాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో రెగ్యులర్ శిక్షణలతో పాటు టెక్నికల్ టెక్స్ టైల్స్ సంబంధించిన చదువులు, టెక్స్ టైల్స్ డిజైనింగ్, అప్పారల్స్ డిజైనింగ్, మార్కెటింగ్ , ఇంటర్నేషనల్ ట్రేడ్ లాంటి విషయాలలో బోధనలు అందించడం జరుగుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో టిటాప్ పాలసీ (జౌళిశాఖ ఇండస్ట్రీయల్ పాలసీ) వల్ల దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ పరిశ్రమలు రావటం జరుగుతుందన్నారు. ఈ పరిశ్రమలలో నైపుణ్యం కలిగిన వ్యక్తులు ఎక్కువ మంది అవసరం ఉ%శీ%టు%శీ%దని తెలిపారు. ఐఐహెచ్‌టి ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ విధ్యార్థులకు ఉపాధి పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. సాంకేతిక నైపుణ్యం కలిగిన విధ్యార్థులు మన రాష్ట్రంలో తయారు కావడం వల్ల జౌళి పరిశ్రమలో అంతర్జాతీయ స్థాయికి తగిన అభివృద్ధికి తీసుకెళ్లాడానికి వీలవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం

**(మొదటి పేజి తరువాయి)**
ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. అసలైన అర్హులకు లబ్ధి జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని రేవంత్ అన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలి: రేవంత్ రెడ్డి

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలన్నారు. కేంద్రాలకు సొంత భవనాలు ఉండేలా చూసుకోవాలన్నారు.



# గురుకుల పాఠశాలలో జిల్లా షీ టీమ్స్ పోలీసు, కళాభృందం అధ్వర్యంలో అవగాహన





**సూర్యాపేట మార్చి2 (జర్నలిస్ట్ వార్త):** ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలలో జిల్లా షీ టీమ్స్ పోలీసు, కళాభృందం అధ్వర్యంలో సూర్యాపేట రూరల్ పీ యస్ పరిధి ఇమాంపేట గురుకుల పాఠశాలలో జిల్లా షీ టీమ్స్ పోలీసు, కళాభృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని రూరల్ ఎస్సై బాలు నాయక్ తెలిపినారుసూర్యాపేట షీ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని,



విద్యార్థులు సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏ టీ ఎం కార్డ్ వివరాలు, ఓ . టీ.పీ వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం నందు సూర్యాపేట షీ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్ సూర్యాపేట రూరల్ ఎస్సై బాలునాయక్ , హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి , షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి , ఇంచార్జి ప్రిన్సిపల్ శ్రీలత , పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య,గోపి,గురులింగం,చారి, క్రిష్ణ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 15 నుంచి ఒంటిపూట బడులు.. విద్యాశాఖ ఉత్తర్వులు



**మార్చి2 (జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్, : రాష్ట్రంలో ఎండల తీవ్ర పెరిగింది. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఎండలు మండుతున్నాయి. దీంతో తెలంగాణలో ఒంటి పూట బడులకు వేళయ్యింది. రాష్ట్రంలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో సర్కారు, ప్రైవేటు స్కూళ్లలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు.

ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు సమాచారం. ఇక, విద్యార్థులకు మధ్యాహ్నం 12.45 గంటల కల్లా మధ్యాహ్న భోజనం అందించనున్నారు. విద్యా సంవత్సరం చివర పనిదినం ఏప్రిల్ 24 వరకూ అన్ని స్కూళు ఇదే -టైమ్ టేబుల్ అనుసరించాల్సి ఉంటుంది. వేసని నేపథ్యంలో అన్ని స్కూళ్లలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది.

అయితే, 10వ తరగతి విద్యార్థుల విషయంలో మాత్రం కొంత మినహాయింపు ఇవ్వనుంది. ఈనెల 18 నుంచి జరగనున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో వారికి ప్రత్యేకంగా తరగతులు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకూ వేసవి సెలవులు ఉంటాయి. తిరిగి పాఠశాలలు జూన్ 12న పున:ప్రారంభం కానున్నాయి. అకడమిక్ ఇయర్ గైడ్ లైన్స్ ప్రకారమే ఈ షెడ్యూల్ నడుస్తుందని అధికారులు చెప్తున్నారు.

# తప్పుడు హామీలిస్తే వేటే..

## రాజకీయ నేతలకు ఎన్నికల సంఘం వార్నింగ్

**మార్చి2 (జర్నలిస్ట్ వార్త):**
న్యూఢిల్లీ సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాలను సందర్శించి పరిస్థితులను అంచనా వేశారు. ఈనెల మొదటి వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న ఆయా రాష్ట్రాలకు చెందిన పార్టీలకు, నేతలకు ఎన్నికల సంఘం హెచ్చరికలు జారీ చేసింది. ప్రచారంలో భాగంగా తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేయొద్దని సూచించింది. అంతేకాకుండా సామాజిక వర్గం, మతం, భాష ప్రాతిపదికన ఓట్లు అడగొద్దని, వ్యక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని కోరింది. ఇక ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ముఖ్యంగా గతంలో నోటీసులు అందుకున్న స్టార్ క్యాంపెయినర్లు, అభ్యర్థులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని వార్నింగ్ ఇచ్చింది.

ప్రార్ధన మందిరాలలో ప్రచారం నిషేధం ..




అలాగే ప్రార్థనా మందిరాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారానికి వాడుకోవద్దని ఈసీ స్పష్టం చేసింది. ప్రచారంలో మర్యాదపూర్వకంగా, నైతిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించింది. సమస్యలే ప్రధానాంశాలుగా ఎన్నికల్లో ముందుకెళ్లాలని తెలిపింది. సోషల్ మీడియాలోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పింది. ప్రత్యర్థులను దూషించే, కించపరిచే పోస్టులకు దూరంగా ఉండాలని పేర్కొంది. మహిళలపై అనుచిత వ్యాఖ్యాలు చేయరాదని, రాజకీయ నేతల కుటుంబాలలోని మహిళలు, పిల్లలను ప్రసంగాలలో ప్రస్తావించరాదని తేల్చిచెప్పింది. తాము చేసిన పనులు, చేయబోయే పనులు మాత్రమే ప్రస్తావించాలని సూచించింది.. అన్ పార్లమెంటరీ పదాలతో పాటు అశ్లీల, అసభ్య పదజాలం ఉపయోగిస్తే వేటు వేస్తామని పేర్కొంది.

**చిన్నారులతో ప్రచారం చేస్తే చర్యలు కఠినం..**

ఇక ప్రచార కార్యక్రమాల్లో చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ భాగం చేయొద్దని అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. బాల కార్మిక చట్టాలు, నిబంధనలు సరిగ్గా అమలయ్యేలా చూసుకునే బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులదేనని స్పష్టం చేసింది. ఎన్నికల సందర్భంగా నేతలు ఇచ్చే హామీల అమలు సాధ్యాసాధ్యాల గురించి తెలుసుకునే హక్కు ఓటర్లకు ఉందని, అదే విధంగా మేనిఫెస్టోలో హామీలు ఇచ్చే హక్కు పార్టీలకూ ఉంటుందని పేర్కొంది

# కేసీఆర్ ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారు... రేవంత్ రెడ్డి ప్రధానికి స్వాగతం పలుకుతారని భావిస్తున్నాం : కిషన్ రెడ్డి




**మార్చి2 (జర్నలిస్ట్ వార్త):**
ప్రధాని తెలంగాణ పర్యటనకు వచ్చిన సందర్భాల్లో స్వాగతం పలికే సంప్రదాయాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పట్లో తుంగలో తొక్కారని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతారని భావిస్తున్నామని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఈ నెల 4, 5 తేదీల్లో ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని తెలిపారు. ప్రధాని పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలు పంపిస్తామన్నారు.రాష్ట్రానికి ప్రధాని వచ్చిన సందర్భంలో గవర్నర్, ముఖ్యమంత్రి, అధికారులు స్వాగతం పలకడం సంప్రదాయమని చెప్పారు. కానీ గత ప్రభుత్వం ఈ సంప్రదాయాన్ని పక్కన పెట్టిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంపై మాట్లాడుతూ... అందరికంటే ముందుగా తామే అక్కడకు వెళ్లామని గుర్తు చేశారు. మేడిగడ్డపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదిక సరైనదే అన్నారు.

# పారిశ్రామికవేత్తలకు తెలంగాణ భూతల స్వర్గం..

### ఉప ముఖ్యమంత్రి భట్టి

**మార్చి2 (జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ : పారిశ్రామికవేత్తలకు తెలంగాణ రాష్ట్రం భూతల స్వర్గం అని తెలిపారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. దేశంలో ఎక్కడా లేని మౌలిక వసతుల కల్పనకు మంచి వాతావరణం తెలంగాణ రాష్ట్రంలో నెలకొందన్నారు. రకరకాల ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడి ఆరోగ్యాన్ని బాగు చేసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ అంటేనే నా రాష్ట్రం.. నా ఊరు అన్న భావన ఇక్కడ కలుగుతుందన్నారు. ప్రపంచానికి అద్భుతమైన మానవ వనరులను అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం అన్నారు. హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఇవాళ జరిగిన సిఐఐ తెలంగాణ స్టేట్ అన్యువల్ మీటింగ్ 2023-24 కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీలు ఇవ్వడంతో పాటు పూర్తి సహకారం అందించడానికి సంసిద్ధతగా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు.



తెలంగాణలోని మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మిగా చూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో మహాలక్ష్మి పథకం కింద మహిళలు అందిస్తున్న ఉచిత బస్సు రవాణాను ఇప్పటి వరకు 18.50 కోట్ల మంది మహిళలకు జీరో టికెట్స్ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కొత్త ఇండస్ట్రీ పార్కుల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు మా ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు.రాష్ట్రంలో పాల ఉత్పత్తికి వినియోగం మధ్యన చాలా గ్యాప్ ఉందని, దీంతో డెయిరీ ని డెవలప్ కు తెలంగాణాలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్వచ్ఛమైన పాలను అందించగలిగే విధంగా డెయిరీ ఇండస్ట్రీని ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్తుకు మేలు చేసిన వారం అవుతామని తెలిపారు. అత్యధిక ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అనువుగా ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు.

మొక్కజొన్న, టమాట, మిర్చి, పత్తి తదితర వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు చేయడంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు. వాణిజ్య పంటల ఉత్పత్తి ద్వారా రైతులు ఆర్థికంగా బలపడటంతో పాటు పరిశ్రమల యజమానులు సైతం ఆదాయం పొందవచ్చన్నారు. గోదావరి కృష్ణ నదులను మూసీకి అనుసంధానం చేసి స్వచ్ఛమైన నీరు పారే విధంగా మూసీ ప్రక్షాళన చేయబోతున్నామన్నారు.

మూసీ పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్, చిల్డ్రన్ పార్క్, ఫ్లై ఓవర్స్, ఎంటర్టైన్మెంట్, బోటింగ్ తదితర ఎసెట్స్ ను పిపిపి మోడల్ లో అభివృద్ధి చేయనున్నామని భట్టి చెప్పారు. గత ప్రభుత్వ చర్యలతో మూసీ రివర్ డ్రైనేజీగా మారిందన్నారు. ఔటర్ రింగు రోడ్డు రీజనల్ రింగ్ రోడ్ మధ్యన అనేక క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో ఫార్మాసిటీని ఒకే చోట ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని రద్దుచేసి 3000ఎకరాల్లో అనేక చోట్ల ఫార్మా విలేజ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.


# తెలంగాణలో అన్ని ఎంపీ స్థానాల్లో గెలుస్తాం : బండి సంజయ్



మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
హుజూరాబాద్: ప్రజాహిత యాత్రకు అనూహ్య స్పందన లభిస్తోందని భాజపా ఎంపీ బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్‌లోని శాయంపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాజపాకు 350కి పైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు.తెలంగాణలో అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటామనే నమ్మకం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణశాఖ భూములివ్వడం హర్షణీయమన్నారు.“ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలుచేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. తెల్ల రేషన్ కార్డు ఉన్నా.. రూ.500కు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నారు. 90 లక్షల వరకు రేషన్ కార్డు కుటుంబాలుంటే.. వాటిలో 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయం. కాంగ్రెస్, భారాస కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?” అని బండి సంజయ్ ప్రశ్నించారు.

# పాలమూరు నుంచే కాంగ్రెస్ శంఖారావం

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
మహబూబ్‌నగర్: లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. ఇతర పార్టీల కంటే ముందే ఎన్నికల శంఖారా వాన్ని పూరించేందుకు సిద్ధమైంది. సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత ఇలాకా అయిన పాలమూరు వేదికగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నా రు. ఈ మేరకు ఈ నెల 6న మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో 'పాలమూరు ప్రజాదీవెన'పేరిట భారీ బహిరంగ సభకు కసరత్తు చేపట్టారు. ఈ సభకు ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు సహచర మంత్రులు హాజరుకానున్నారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 12 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ స్థానాల్లోనూ పాగా వేయాలని ఆ పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న ఈ సభకు సుమారు లక్ష మంది జనసమీకరణకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.
'పాలమూరు'అస్త్రంగా..రాష్ట్రంలో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటైనా గెలవాలని సీఎం రేవంత్ ఇటీవల సవాల్ విసిరిన విషయం విదితమే. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలోని పలు పియర్లు కుంగిపోవడంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్యనేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చలో మేడిగడ్డ పేరిట కాళేశ్వరం



బాట పట్టగా అదే రోజు పోటీగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించారు.
ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్లను పరిశీలించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో జాప్యం చేసి పాలమూరు ప్రజలను అన్యాయానికి గురిచేసిందని ఆరోపించారు. అలాగే పాలమూరు ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం రేవంత్‌కు నివేదిక అందజేశారు. దీన్నిబట్టి ఎన్నికల వేళ ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పాలమూరు–రంగారెడ్డి ప్రాజె క్టునే ప్రధాన అస్త్రంగా చేసుకోనున్నట్లు తెలుస్తోంది. కాగా, మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం పరిధిలో చేపట్టిన 'పాలమూరు న్యాయయాత్ర'ఈ నెల 6న ముగియనున్న నేపథ్యంలో పాలమూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరుకావాలని వంశీచంద్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్‌ను కలసి ఆహ్వానించారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు

## కార్యాచరణతో వస్తే జేఎన్బీ స్థలాలపై నిమిషంలో సంతకం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ..

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
స్థలాలు ప్రభుత్వం సమకూరుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్టుల(జేఎన్డే) హౌసింగ్ సొసైటీకి సంబంధించి ఇళ్ల స్థలాల అప్పగింతపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డితో జేఎనో ప్రతినిధులు చర్చించి ఒక రోడ్మ్యాప్తో తన దగ్గరకు వస్తే ఒక్క నిమిషంలో సంబంధిత ఫైలుపై సంతకం చేస్తానని ముఖ్య మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఏ సంస్థకు నామినేటెడ్ చైర్మన్ నియమించ కుండా కేవలం మీడియా అకాడమీకే శ్రీనివాస్ రెడ్డ్ కి చైర్మెన్ గా నియమిం చామంటే తమ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో స్పష్ట మవుతోందని అన్నారు. శుక్రవారం సాయంత్రం జేఎన్జలో సభ్యులైన అన్ని పత్రికల,టీవీ మీడియాకు చెందిన ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. జేఎన్జకు కేటాయించిన ఇళ్ల స్థలాల అప్పగింత ప్రక్రియ వంద



రోజుల్లోగా మొదలు పెడతానన్న హామీని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీకి 16 ఏళ్ల కిందట కాంగ్రెస్ ప్రభు త్వమే నిజాంపేట, పేట్బషీరాబాద్లో 70 ఎకరాల స్థలాన్ని జేఎన్జకు కేటాయించిందని ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఆ తరువాత జరిగిన పరిణామాలతో సొసైటీకి స్థలాన్ని అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలి చ్చినా గత ప్రభుత్వంలో ఈ తీర్పు అమలుకాలేదన్నారు. ఇప్పటి వరకు ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని వారు వివరించారు. ఈ సంద ర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అర్హులైన మిగిలిన జర్నలి స్టులకు కూడా స్థలాలు ఇచ్చే విషయంలో మీడియా అకాడమీతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తే వారికి కూడా స్థలాలను ఇస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యభద్రతా కార్డులతోపాటు ఇతర సమస్యలపైనా దృష్టిసా రించామని తెలిపారు. సమావేశంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,సీఎం ఆదేశాలకు అనుగుణంగా స్థలాల విషయంలో వెంటనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మద్దతు ధరలకు చట్టబద్ధత , కులాలవారి జనగణన

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
%భోపాల్ : రైతుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా స్పందిస్తుందని పార్టీ నేత రాహుల్ గాంధీ చెప్పారు. తమ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రైతాంగానికి కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పి)పై చట్టబద్ధత కల్పించితీరుతామని, ఇదే విధంగా కులాలవారి జనగణన తమ ప్రాధాన్యత క్రమాలలో ఒకటిగా ఉంటుందని స్పష్టం చేశారు. రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్‌లోని మోరినాకు రాహుల్ భారత్ జోడో న్యాయయాత్ర శనివారం ప్రవేశించింది. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభలో రాహుల్ ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎప్పుడూ బడా పారిశ్రామికవేత్తలకు గొడుగు పడుతోంది. ఈ క్రమంలో రైతులను ముళ్లదారిలో వదిలేస్తోందని, నినదిస్తే అణచివేస్తోందని విమర్శించారు. రైతులను గాలికొదిలేస్తోందని తెలిపారు. ఇక కులాల వారి జనగణన జరిగితేనే వివిధ వర్గాలు కోరుకుంటున్నారు. దీనిని పాలకపక్షం తొక్కిపెట్టింది. కానీ కాంగ్రెస్ వస్తే వెంటనే ఈ ప్రక్రియ చేపడుతుందని, ఇది కాంగ్రెస్ గ్యారంటీ అని రాహుల్ ప్రకటించారు.



దేశంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన 73 శాతం మంది మేర అనేక విధాలుగా వెనుకబడ్డారు. పలు రంగాలలో వీరిని ముందుకు రానివ్వలేదు. ఇక అధికార యంత్రాంగంలోని ఉన్నత స్థానాలలో వీరి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. ఈ విషయాలన్ని కూడా కులాలవారి జనగణన క్రమంలో వెలుగులోకి వస్తాయి. దీనితో ఇటువంటి వారికి తగు న్యాయం చేకూర్చేందుకు వీలేర్పడుతుందని రాహుల్ తెలిపారు. మోరినా తరువాత రాహుల్ గ్వాలియర్ సభలో మాట్లాడారు. ఇండియా కూటమి పలు ప్రజా కేంద్రీకృత అంశాలపై వెంటనే దృష్టి సారిస్తుందని, ఇందుకు తమకు బిజెపిలాగా ఎటువంటి ప్రతిబంధకాలు లేవని స్పష్టం చేశారు. ఇక ప్రధాని మోడీ సారధ్యపు కేంద్ర ప్రభుత్వం ఏరికోరి వారి అనుంగు ఆత్మీయులు అయిన 15 మంది పారిశ్రామికవేత్తలకు మాఫీ చేసిన రుణాల విలువ రూ 16 లక్షల కోట్ల వరకూ ఉంటుంది. కానీ కష్టపడి ప్రజలకు ఆహారం పండించే రైతుల డిమాండ్లను పట్టించుకోవడం లేదని , ఎంఎస్‌పి చట్టబద్ధతపై కాలయాపనకు దిగుతోందని విమర్శించారు.
ఇటువంటి పాలకులకు ఇక కాలం చెల్లుతుందని హెచ్చరించారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింతగా పెరిగాయి. కేవలం 22 మంది అత్యంత సంపన్నుల వద్ద సొమ్ము పేరుకుని ఉంది. ఈ ధనం విలువ దేశ జనాభాలోని సగభాగం కలిపితే ఉండే సంపద అంతగా ఉందని తెలిపారు. కాగా ఐదు శాతం సంపన్నవర్గం వద్ద దేశ ద్రవ్యంలోని 60 శాతం వరకూ ఉందని , ఇంతకంటే ఆర్థిక అసమానత ఏముంటుందని ప్రశ్నించారు.

# వేసవిలో గ్రామాల ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలి

## మిషన్ భగీరథ పైపులైన్లు దెబ్బతింటే వెంటనే పనులు చేపట్టి నీటి సరఫరా జరగాలి: మంత్రి సీతక్క

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తాగునీటి వనరులైన రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీటి నిలువలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. శనివారం మిషన్ భగరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎర్రమంజిల్



కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా త్రాగునీటి సరఫరా పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రిజర్వాయర్లు నదుల వంటి తాగునీటి వనరుల స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్రంలోని అన్ని మారుమూల గ్రామాలు, ఆవాసాలు, తండాలు, గూడాలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని ఇంజనీర్లను ఆదేశించారు. ప్రత్యేకంగా పూర్వపు అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోని పంపుసెట్ల సమస్యను త్వరితగా పరిష్కరించి వేసవిలో ఎటువంటి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పైపులైన్లు పగిలిపోయిన లీకైన వెంటనే వాటిని సరిదిద్ది నీటి సరఫరాను అదే రోజు పునరుద్ధరించాలి, ఈ విషయంలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని హెచ్చరించారు. సమావేశంలో పంచాయతీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇంజనీరింగ్ చీఫ్ కృపాకర్ రెడ్డి తో పాటు ఇతర మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పదేళ్లు సజావుగా సాగలేదు

## ప్రతిపక్షాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్





మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
హైదరాబాద్: పదేళ్లలో రాష్ట్ర శాసన సభను సరిగ్గా నిర్వ హించలేదని, అసలు అసెంబ్లీలో ఏం జరుగుతోందన్నది బయట ప్రజలకు తెలిసేది కాదనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రతిప క్షాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అ సెంబ్లీలో శనివారం దివంగత స్పీకర్ శ్రీపాదరావు జ యంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజర య్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగా ణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగుతున్నాయని ఆయన సం తోషం వ్యక్తం చేశారు. శాసనసభ డిబేట్లను కోట్ల మంది చూస్తున్నారని, శాసన సభలో జరుగుతోన్న సమావేశాలపై చర్చలు చేస్తున్నారని ఆయన తెలిపారు. పదేళ్లలో రాష్ట్ర శాసన సభను సరిగ్గా నిర్వ హించలేదని, అసలు అసెంబ్లీలో ఏం జరుగుతోందన్నది బయట ప్రజలకు తెలిసేది కా దనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రతిప క్షాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అ సెంబ్లీలో శనివారం దివంగత స్పీకర్ శ్రీపాదరావు జ యంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజర య్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగా ణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగుతున్నాయని ఆయన సం తోషం వ్యక్తం చేశారు. శాసనసభ డిబేట్లను కోట్ల మంది చూస్తున్నారని, శాసన సభలో జరుగుతోన్న సమావేశాలపై చర్చలు చేస్తున్నారని ఆయన తెలిపారు

# ఆర్టికల్ 21తో ఆషామాషీలు వద్దు

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):
న్యూఢిల్లీ : పౌరుల స్వేచ్ఛ అత్యంత కీలకం, శిరోధార్యం. 21వ అధికరణ రాజ్యాంగానికి ఆత్మ. అత్యంత ప్రాధాన్యం. దీనిని ఎవరూ కాదనరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సంబంధిత అంశాల వ్యాజ్యాలను హైకోర్టు త్వరితగతిన విచారణకు తీసుకోకపోవడం తప్పని పేర్కొంది. ఇది వ్యక్తులను వారికుండే ఈ అత్యంత విలువైన హక్కుకు దూరం చేయడం అవుతుందని న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఇటీవల తమ తీర్పులో



స్పందించింది. మహారాష్ట్రలో కార్పొరేటర్ హత్యోందంతంలో ప్రధాన నిందితుడికి బెయిల్ మంజూరీ విషయంలో బొంబాయి హైకోర్టు కేసులోని ఉచితానుచితాలను పక్కకుపెట్టి, బెయిల్‌పై తాత్సారం చేసిందని , ఇందుకు పలు సాకులు తెలిపిందని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఆర్టికల్ 21 మేరకు వ్యక్తుల స్వేచ్ఛ సంబంధిత బెయిల్ వ్యవహారాలపై త్వరితగతి నిర్ణయాలను బొంబాయి హైకోర్టు తీసుకోలేకపోతోందని ధర్మాసనం తప్పుపట్టింది. పౌరులకు ఉండే హక్కును ఏ విధంగా కాదంటారని నిలదీశారు.

# సన్‌రైజర్స్ కెప్టెన్‌గా కమిన్స్?



దిల్లీ: ఈ ఏడాది ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ మారబోతున్నాడా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. మార్‌క్రమ్ స్థానంలో కమిన్స్‌కు సారథ్య బాధ్యతలు అప్పజెప్పేందుకు సన్‌రైజర్స్ యాజమాన్యం ఆసక్తితో ఉన్నట్లు సమాచారం.

నిరుడు ఐపీఎల్ వేలంలో కమిన్స్ కోసం సన్‌రైజర్స్ ఏకంగా రూ.20.5 కోట్లు చెల్లించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యధిక ధర. జట్టుకు కెప్టెన్‌గా నియమించడం కోసమే కమిన్స్‌కు జట్టు భారీ మొత్తం చెల్లించిందని తెలిసింది. గత సీజన్‌లో మార్‌క్రమ్ నాయకత్వంలోని సన్‌రైజర్స్ 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు విజయాలతో పట్టికలో చివరి స్థానంలో నిలిచింది.

ఈ నేపథ్యంలో ప్రధాన కోచ్ బ్రయాన్ లారా స్థానాన్ని డేనియల్ వెటోరితో భర్తీ చేసిన విషయం విదితమే. మరోవైపు ఆస్ట్రేలియా జట్టు సహాయక కోచ్‌గా వెటోరి ఉన్నాడు. కమిన్స్ సారథ్యంలో కంగారూ జట్టు నిరుడు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలవడంతో పాటు వన్డే ప్రపంచకప్‌నూ సొంతం చేసుకుంది. ఈ క్రమంలో వెటోరి, కమిన్స్ కలిసి సన్‌రైజర్స్ కోసం పనిచేయబోతున్నారని సమాచారం.

ఇక సన్‌రైజర్స్‌కు చెందిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును వరుసగా రెండో సారి దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సారథిగా మార్‌క్రమ్ విజేతగా నిలిపాడు. అయినప్పటికీ ఐపీఎల్‌లో మాత్రం సన్‌రైజర్స్ కెప్టెన్‌గా అతనిపై వేటు పడటం ఖాయమేనని తెలిసింది. మరోవైపు ఆ జట్టు బౌలింగ్ కోచ్ డేల్ స్టెయిన్ ఈ ఏడాది ఐపీఎల్‌కు దూరంగా ఉండనున్నట్లు సమాచారం. బాధ్యతల నుంచి విరామం కోరుకుంటున్న అతను.. 2025 ఐపీఎల్ కోసం తిరిగి జట్టుతో చేరే అవకాశముంది. స్టెయిన్ స్థానంలో న్యూజిలాండ్ మాజీ పేసర్ జేమ్స్ ఫ్రాంక్లిన్ సన్‌రైజర్స్ జట్టుతో చేరనున్నాడు.



# చాంపియన్ అంకిత జోడీ

మార్చి2 (జర్నలిస్ట్ వార్త):

గురుగ్రామ్: భారత నంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్ అంకిత రైనా.. ఐటీఎఫ్ డబుల్స్ టైటిల్ ఖాతాలో వేసుకుంది. మహిళల డబుల్స్ ఫైనల్లో శనివారం అంకిత రైనా-జిబెక్ (కజకిస్థాన్) జంట 6-4, 6-2 కాబజ్ అవాడ్-మికుల్‌స్కైట్ ద్వయంపై విజయం సాధించింది.మ్యాచ్ ఆరంభం నుంచి చెలరేగిన అంకిత జోడీ.. వరుస సెట్లలో విజృంభించింది.మరోవైపు మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో 6-7 (4/7), 3-6తో యోనోవో కు (కొరియా) చేతిలో ఓడింది. తొలి సెట్‌లో కడవరకు పోరాడిన అంకిత.. చివరి నిమిషంలో ఓటమి పాలవగా.. రెండో సెట్ ఆరంభం నుంచే ప్రత్యర్థి విజృంభించడంతో అంకితకు అవకాశం లేకుండా పోయింది. మ్యాచ్‌లో రెండు డబుల్స్ ఫాల్ట్స్ చేసిన అంకిత రైనా.. 6 బ్రేక్ పాయింట్లు సాధించింది.



# అది నెపొటిజం ఎలా అవుతుంది..?

సినిమా ఇండస్ట్రీలో మెగా హీరో వరుణ్ తేజ్ 'లోఫర్' తో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ దిశ పటానీ. టాలీవుడ్ లో కెరీర్ ఆరంభించినప్పటికీ మొదటి సినిమా నిరాశ పరచడంతో బాలీవుడ్ లో బిజీగా ఉంది. అక్కడ చేసిన సినిమాలు మరియు పాత్రలు మంచి గుర్తింపు తెచ్చి పెట్టడంతో ప్రస్తుతం మోస్ట్ పాపులర్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకుంది.హీరోయిన్ గా దిశ పటానీ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు చాలానే ఉన్నాయి. చాలా కాలం తర్వాత సౌత్ లో కూడా ఈ అమ్మడు ప్రభాస్ కు జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఈ అమ్మడు ఇంత బిజీ గా ఉండటానికి కారణం ప్రముఖ దర్శక నిర్మాత కరణ్ జోహార్ అంటూ తాజా చిట్ చాట్ లో పేర్కొంది. తాజాగా ఒక కార్యక్రమంలో దిశా పటానీ మాట్లాడుతూ... నేను మోడలింగ్ చేస్తున్న సమయంలో నాలోని నటిని గుర్తించిన వ్యక్తి కరణ్ జోహార్. నాలో ఉన్న ప్రతిభను చూసి ఆయన అవకాశం ఇచ్చారు. అంతే తప్ప నేను స్టార్ కిడ్ అని కాదు, మరేదో కారణం వల్లో కాదు. నా ప్రతిభకు కరణ్ జోహార్ ఇచ్చిన ఆఫర్స్ ను కొందరు నెపొటిజం అంటూ విమర్శలు చేస్తున్నారు. నేను ఇండస్ట్రీలో అడుగు పెట్టిన తర్వాత హిట్స్ అంత సులభంగా రాలేదు. చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. నెపోటిజం తో వచ్చిన వారు కష్టపడకుండా స్టార్స్ అవ్వగలరా అంటూ ఆమె ప్రశ్నించింది. ఇండస్ట్రీలో నెపోటిజం అంటూ గతంలో తీవ్రమైన చర్చ జరిగేది. కానీ ఇప్పుడు కాస్త సైలెంట్ గానే పరిస్థితి ఉందని చెప్పాలి. ఇలాంటి సమయంలో దిశా పటానీ నెపోటిజం గురించి మాట్లాడటం, వారసత్వం ఉన్నంత మాత్రాన ఇండస్ట్రీలో అడుగు పెడితే నెపోటిజం అవ్వదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. దీని పై నెటిజన్స్ ఎలా రియాక్ట్ అవుతారు అనేది చూడాలి

# మొగలిరేకులు ఫేమ్ పవిత్రనాథ్ మృతి



బుల్లితెరను మొగలిరేకులు, చక్రవాకం సీరియల్స్ ఏ రేంజ్ లో షేక్ చేశాయో అందరికీ తెలిసిందే. కొన్ని సంవత్సరాల పాటు ఈ సీరియల్స్ వీక్షకులను ఉర్రూతలూగించాయి. ఇప్పటికీ ఈ సీరియల్స్ ను ప్రేక్షకులు మరిచిపోలేరు. ఈ సీరియల్స్ లోని పాత్రలు ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశాయి. మొగలిరేకులు సీరియల్ లో ఇంద్ర తమ్ముడు దయ పాత్రలో నటించి, మెప్పించిన పవిత్రనాథ్ కన్నుమూశారు. ఆయన చనిపోయిన విషయం ఎవరికీ తెలియకపోవడం గమనార్హం. తమకు కూడా మరణ వార్త తెలియలేదని ఇంద్రనీల్ భార్య మేఘన సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

'మా జీవితంలో నీవు చాలా ముఖ్యమైన వాడివి. నీ మరణ వార్త విన్న తర్వాత... అది నిజం కాకూడదని కోరుకున్నా. అది అబద్ధం అయితే బాగుంటుందని అనుకున్నాను. కానీ, నీవు నిజంగానే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయావనే నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కనీసం నిన్ను ఆఖరి చూపు కూడా చూసుకోలేపోయాం. గుడ్ బై చెప్పలేకపోయాం. నిన్ను చాలా మిస్ అవుతాం. నీ ఆత్మకు శాంతి చేకూరాలి. నీ కుటుంబానికి దేవుడు మరింత శక్తిని ప్రసాదించాలి' అని మేఘన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, పవిత్రనాథ్ ఇంత హఠాత్తుగా ఎలా చనిపోయాడనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి

# బేగంపేట ఎయిర్ పోర్టులో కలుసుకున్న జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్.. వీడియో వైరల్

టాలీవుడ్ అగ్ర హీరోలు జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లు సొంత అన్నదమ్ముల్లా ఉంటారనే విషయం అందరికీ తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో వీరి అనుబంధం మరింత బలపడింది. తాజాగా వీద్దరూ హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టులో కలుసుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ ప్రీ వెడ్డింగ్ వేడుకలు గుజరాత్ లోని జామ్ నగర్ లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి రామ్ చరణ్ ప్రత్యేక విమానంలో వెళ్లారు. ఇదే సమయంలో దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇంట్లో జరుగుతున్న ఓ ప్రైవేట్ పార్టీలో పాల్గొనేందుకు తారక్ కూడా ప్రత్యేక విమానంలో బెంగళూరుకు బయల్దేరారు. ఇద్దరూ ఒకే సమయంలో బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకోవడంతో అక్కడున్న కెమెరాలు క్లిక్ మనిపించాయి. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తారక్, చరణ్ ఇద్దరూ చాలా కాలం తర్వాత ఒకే ఫ్రేమ్ లో కనిపించడంతో... ఇరువురి అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.





# శంకర్ రికమండ్ చేయకుండానే అతిథికి అవకాశాలు

దర్శకుడు శంకర్ కుమార్తె అదితి ప్రతిభ గల నటి కం నేపథ్య గాయనిగా సుపరిచితం. తను నటించిన మొదటి రెండు చిత్రాలైన విరుమాన్ - మావీరన్ లలో అద్భుత నటనకు ప్రేక్షకుల నుండి ప్రశంసలు కురిసాయి. విష్ణువర్ధన్ దర్శకత్వంలో అదితి మూడో సినిమా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఆమె నాలుగో సినిమాకి సంబంధించిన వివరాలు బయటకు వచ్చాయి. జయం రవి బ్రదర్ తర్వాత తన తదుపరి చిత్రంలో అథర్వ -అదితి శంకర్ జంటను దర్శకత్వం వహిస్తున్నట్లు దర్శకుడు రాజేష్ ఎం ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ధృవీకరించారు. ఈ ప్రాజెక్ట్ బలమైన ఎమోషన్స్‌తో కూడిన లైట్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ వార్త ఇప్పుడు ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. అథర్వ, అదితి జంటగా నటిస్తున్న కొత్త చిత్రాన్ని శ్రీ వారి పిక్చర్స్ నిర్మించనుంది. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ వెంచర్‌కి సంగీతం సమకూర్చేందుకు సామ్ సిఎస్ ఎంపికయ్యారు. దర్శకుడు రాజేష్ ప్రకటన మేరకు 2024 సమ్మర్‌లో సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. విష్ణువర్ధన్ దర్శకత్వంలో అదితి శంకర్ నటిస్తున్న మూడో చిత్రంలో అథర్వ సోదరుడు ఆకాష్ మురళి హీరోగా నటించనున్నారని సమాచారం.

మరోవైపు విరుమాన్(2022 యాక్షన్ డ్రామా) లో కార్తీ సరసన నటించిన అతిథి శంకర్ తదుపరి కార్తీ సోదరుడు, స్టార్ హీరో సూర్య సరసన నటించేందుకు సిద్ధమవుతోందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్టకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఏది ఏమైనా ప్రతిభకు అవకాశాలకు కొదవేమీ ఉండవని, దానికి స్టార్ డైరెక్టర్ అయిన శంకర్ రికమండేషన్ అవసరం లేదని నిరూపణ అవుతోంది.